కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దు

మోత్కూర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

దోమ, నవంబర్ 23: కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలు నమ్మి ఓటేస్తే అభివృద్ధి, సంక్షేమాలు కుంటుపడి పోతాయని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మోత్కూర్, ఖమ్మం నాచారం, గొడుగోనిపల్లి, బాసుపల్లి, మైలారం, దొంగఎన్కెపల్లి, గూడూరు, బొంపల్లి, బింపల్లి తండా, శివారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఆయన జడ్పీటీసీ నాగిరెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్లను ఐదు వేల రూపాయలకు పెంచనున్నటు తెలిపారు. అలాగే 'సౌభాగ్యలక్ష్మి' అనే కొత్త పథకం ద్వారా మహిళలకు నెలకు మూడు వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ సారథ్యంలోని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరాలనే లక్ష్యంతో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాలు తదితర ఎన్నో అద్భుతమై నపథకాలు, అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు

పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

కొనసాగలాంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయా గ్రామాల్లో జరిగి సమావేశాల్లో వైస్ ఎంపీపీ మల్లేశం, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ లక్ష్మయ్యముదిరాజ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజాపాషా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, రాజగోపాలచారి,యువ నాయకులు కృష్ణారెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శ్రీకాంతరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మరోసారి ఆశీర్వదించండి

కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కోస్గిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కోస్గి, నవంబర్ 23: అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని.. మరోసారి ఆశీర్వదించాలని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన కోస్గి మున్సిపల్‌లోని పలు వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ మ్యానిఫెస్టోని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కోస్గి మండల కేంద్రంలోని ఈజీపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష , సింగిల్ విండో వైస్ చైర్మన్ వేణు గోపాల్, కౌన్సిలర్లు బాలేశ్, మాస్టర్ శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు మ్యాకల రాజేశ్, నాయకులు వరప్రసాద్, విజయ్, హన్మంతు, అనంతయ్య, వెంకటేశ్, కుమ్మరి బిచ్చప్ప, ఎర్ర కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ విజయవంతం

బుధవారం కోస్గిలో నిర్వహించిన సీఎం ప్రజా ఆశీర్వద సభ విజయవంతమైందని ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సీఎం నియోజ కవర్గానికి వరాల జల్లు కురిపించడం ఎంతో సంతోషంగా ఉంద న్నారు. స్వచ్ఛందంగా వేలాదిగా తరలి వచ్చిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఈజీపూర్‌లో బొడ్రాయి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

మహ్మదాబాద్: గాధిర్యాల్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సోదరి అర్చనారెడ్డి

కులకచర్ల, నవంబర్ 23 : మండల కేంద్రంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సతీమణి కొప్పుల ప్రతిమారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తన భర్తకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్య ర్థించారు. అనంతరం పోచమ్మ దేవాలయంలో గ్రామ స్తులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రతిమారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల ఏఎంసీ చైర్మన్ హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు బిచ్చయ్య, వెంకటయ్య, శ్రీశైలం, వెంకట్‌రాములు, రాజయ్య, బాలకృష్ణ, ఎమ్మెల్యే సోదరిఅ ర్చనారెడ్డి, మహిళా నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్: పరిగిలో మహేశ్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని గురువారం గాధిర్యాల్ గ్రామంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సోదరి అర్చన, ఆయన సమీప బంధువులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుశ్రీ, గిరిధర్‌రెడ్డి, రజితారెడ్డి, గ్రామసర్ప ంచ్‌వెం కట్‌రాంరెడ్డి, చిన్న హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట : బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా గ్రామాలు, తండాల్లో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. నమూనా బ్యాలెట్ చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. బొంరాస్‌పేట మండలంలోని దేవులానాయక్‌తండాలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నెహ్రూనాయక్ ఆధ్వర్యంలో యువకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.న రేందర్‌రెడ్డినిరె ండవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు కోరారు.

కులకచర్ల: ప్రచారం చేస్తున్న కొప్పుల ప్రతిమారెడ్డి

బొంరాస్‌పేట: దేవులానాయక్‌తండాలో బీఆర్ఎస్ కార్యకర్తల ప్రచారం

నేడు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ప్రచారం

మహ్మదాబాద్, నవంబర్ 23: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఉమ్మడి గండీడ్, మహ్మదాబాద్ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యానాయక్, భిక్షపతి తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు మహ్మదాబాద్, 9 గంటలకు సంగాయిపల్లి, 10 గంటలకు వెంకట్‌రెడ్డిపల్లి, 11 గంటలకు కొలిమికుచ్చ తండా, 12 గంటలకు ధర్మాపూర్, ఒంటి గంటకు కంచన్‌పల్లి, రెండు గంటలకు చిన్నాయిపల్లి, మూడు గంటలకు శేక్‌పల్లి, నాలుగు గంటలకు మంగంపేట్ తండా, ఐదు గంటలకు అన్నారెడ్డిపల్లి తండా, ఆరు గంటలకు ముందలి తండా, ఏడు గంటలకు మొకర్లాబాద్ గ్రామాల్లో ప్రచారం ఉంటుందని వారు తెలిపారు.

ఘనంగా అభయాంజనేయస్వామి గుడి ప్రారంభం

కులకచర్ల, నవంబర్ 23: మండల పరిధిలోని కుస్మసముద్రం చెరువు ముందలితండాలో అభయాంజనేయస్వామి దేవాలయ ప్రారంభోత్స వం, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల అనిల్‌రెడ్డి, జడ్పీటీసీ రాందాస్ నాయక్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్య సాయిబాబా జయంతి

వికారాబాద్, నవంబర్ 23 : పట్టణంలోని గంగవరం సత్య సాయిబాబా జ్ఞాన కేంద్రంలోని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ డాక్టర్ సత్యనారా యణగౌడ్ అధ్యక్షతన సాయిబాబా 98వ జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఏపీ కళాశాల విశ్రాంత అసి స్టెంట్ ప్రొఫెసర్ శివరామశర్మ మాట్లాడుతూ సమాజంలో శాంతి, ప్రేమ అహింస పునరుద్ధరించడానికి సాయిబాబా కృషి చేశారని తెలిపారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బందెప్పగౌడ్ మాట్లాడుతూ స్వామీజీ అవతారతత్వ మును భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, సతీశ్‌చంద్ర, బసవేశ్వర్, వేణుగోపాల్, మల్లయ్య,అ ంబదాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.